

# ఇఫ్తార్ విందులు సోదర భావానికి ప్రతీక



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి)** టీఎన్జీవోస్ భవన్ నందు ఈరోజు ఖమ్మం జిల్లా తెలంగాణ ఉద్యో గుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముజామిల్ ఖాన్ హాజరయ్యారు. రంజాన్ మాసం ఆధ్యాత్మిక భక్తికి, స్వీయ క్రమశిక్షణకు ఉత్తమ సమయంగా భావి స్తారని సమాజంలో కృతజ్ఞత, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుం దని పేద ప్రజలను ఆదుకోవడానికి వారికి దానం చేయడానికి కోపాన్ని నిగ్రహించుకోవడానికి ఈ రంజాన్ పండుగ జరుపుకుంటారని ముజామిల్ ఖాన్ అన్నారు. ఖమ్మం జిల్లా జేఏసీ ఇటువంటి మంచి కార్యక్రమాలు నిర్వహించి సమాజంలో శాంతి సౌభ్రాతృత్వాలు పెంపొందించే విధంగా కృషి చేస్తున్నందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో టీజీఇజెఎసి చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు, కన్వీనర్ కస్తాల సత్యనారాయణ కో చైర్మన్ యలమద్ది వెంకటేశ్వర్లు, పారుపల్లి నాగేశ్వరరావు, టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, టిజీటీస్ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి,, లెక్చరర్స్ అసోసియేషన్ సంఘం కృష్ణార్జునరావ్ ,సురేష్, వాసిరెడ్డి శ్రీనివాసరావు నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం బిక్కు, కోడి లింగయ్య డ్రైవర్ల సంఘం వెంకటేశ్వర్లు, టీఎన్జీవోస్ జిల్లా కార్యవర్గం ముస్లిం ఉద్యోగులు పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఖమ్మం

శుక్రవారం | 28 | మార్చి, 2025 | పేజీలు 5


# బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్‌ల అరెస్టు

**సత్తుపల్లి, మార్చి 27 (ప్రజా జ్యోతి)** గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో సర్పంచులుగా పని చేసిన తమ పెండింగ్ బిల్లులను,వెంటనే చెలించాలి అని అసెంబ్లీ ముట్టడికి పిలుపు నిచ్చిన క్రమం లో మాజీ సర్పంచ్ లను, సత్తుపల్లి పోలీసులు గురువారం ముందస్తు అరెస్ట్ చేశారు. తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా,పెండింగ్ బిల్లులు రాక, చాలా మంది మాజీ సర్పంచ్ లు ఆత్మహత్యలు చేసుకున్నారు అని,అయినా కాంగ్రేస్ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదు అని సర్పంచ్ లు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ పెండింగ్ బిల్లులను చెలించాలి అని సత్తుపల్లి మండల సర్పంచ్ లు డిమాండ్ చేస్తున్నారు.

సత్తుపల్లి మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు మందపాటి శ్రీనివాస్ రెడ్డి, రామనగరం వేల్పుల కళావతి,కాకర్లపల్లి కంచర్ల రమా దేవి, సిద్దారం సాధు ఉదయలక్ష్మి,సదశివునిపాలెం మం దపాటి. సరస్వతీ, రామగోవిందపురం బెతిని శ్రీనివాస రావు, నారాయణపురం దేసిరెడ్డి రంగారెడ్డి రుద్రాక్షపల్లి పూచి చిలకమ్మ పాకలగూడెం దుగ్గిరాల వాణి,ే ంగళ్లపాడు వడ్డంగి విజయ ఉన్నారు.




రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి

లోకేష్ కుమార్

పెండింగ్ కమీషన్ బకాయిలు ఐకెపి కేంద్రాలకు చెల్లించేలా చర్యలు

స్టిచ్చింగ్ కేంద్రాల ద్వారా ప్రైవేటు ఆర్డర్లు సైతం చేపట్టాలి

నవంబర్ వరకు జిల్లా సమైక్య భవనాల నిర్మాణం పూర్తి చేయాలి

సెర్ప్ కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన పంచాయతీరాజ్ కార్యదర్శి

# సెర్ఫ్ లక్ష్యాల సాధనకు కట్టుదిట్టమైన చర్యలు



3 లో

# జర్నలిస్టుల రైల్వే పాస్ లు పునరుద్ధరించాలని కోరిన ఎంపీ వద్దిరాజు



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** రైల్వేలో జర్నలిస్టుల రాయితీ పథకాన్ని పునరుద్ధరించాల్సిందిగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టులలో చాలా వరకు తక్కువ,మధ్య తరగతి ఆదాయ వర్గాలకు చెందిన వారేనని,తమ విధి నిర్వహణలో భాగంగా ప్రతినిత్యం రైళ్లలో ప్రయాణాలు చేస్తుంటారన్నారు. ఎంపీ వద్దిరాజు రాజ్యసభలో గురువారం మాట్లాడుతూ,కోవిడ్ కారణంగా ఎత్తేసిన రాయితీ పథకాన్ని తిరిగి ప్రవేశపెడుతూ వారిపై ఆర్థిక భారం పడకుండా సాయం చేయాల్సిందిగా రైల్వే మంత్రిత్వ శాఖను కోరారు.రైలు ప్రయాణాల సందర్భంగా గతంలో మాదిరిగా 50% రాయితీని పునరుద్ధరించాల్సిందిగా పాత్రికేయులు,వారి సంఘాలు మూడేళ్లుగా కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేస్తుండడాన్ని ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు గుర్తు చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్థంభంగా సమాజానికి తమ విలువైన సేవలందిస్తున్న జర్నలిస్టులకు రైల్వే టిక్కెట్లలో 50% రాయితీ కల్పించడమనేది సమంజసం,సముచితమని ఎంపీ రవిచంద్ర చెప్పారు.అలాగే, రాజ్యసభలో మాట్లాడిన తర్వాత ఎంపీ వద్దిరాజు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను పార్లమెంటులోని ఆయన ఛాంబర్ లో కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేయగా,ఆయన వెంటనే సానుకూలంగా స్పందిస్తూ అధికారులకు తగు ఆదేశాలిచ్చారు.

## విద్యుత్ బిల్లులు సులభంగా చెల్లించండి

**విద్యుత్ అధికారి ఇనుగుర్తి శ్రీనివాసాచారి**



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ప్రపంచం రోజు రోజుకి డిజిటల్ యుగంగా మారుతున్నా తరుణంలో, విద్యుత్ వినియోగదారులందరు తమ విద్యుత్ బిల్లులను టీజీఎన్పీడీసీఎల్ యాప్ ద్వారా బిల్లులు చెల్లించి సమయాన్ని ఆదా చేసుకోగలరని ఖమ్మం. సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసా చారి తెలిపారు. నెల వారి విద్యుత్ బిల్లులు టీజీఎన్పీడీసీఎల్ యాప్ ద్వారా చెల్లించడం చాలా సులభం, సురక్షితం, సౌకర్యవంతమన్నారు. ముందుగా తమ ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్‌లో ప్లే స్టోర్‌కి వెళ్లి టీజీఎన్పీడీసీఎల్ టైప్ చేసి డౌన్లోడ్ చేసుకోవాలి. అనంతరం టీజీఎన్పీడీసీఎల్ యాప్ లో వెళ్లి వినియోగదారుని యూనిక్ సర్వీస్ నంబర్ నమోదు చేసుకొని బిల్లు చెల్లించవచ్చని తెలిపారు. ఇలా ప్రతినెల జెనరేట్ అయ్యిన బిల్లు తాలుకు సమాచారం ఆటోమేటిక్ వస్తుంది. ఇది ఇంట్లోనే ఉండి కేవలం రెండునిమిషాల వ్యవధిలో చెల్లించవచ్చు. ఇలా నెలవారి విద్యుత్ బిల్లులు చెల్లించడం వలన చెల్లించిన తాలూకు పూర్వ సమాచారం అందులో చూసుకోవచ్చని తెలిపారు. ఇప్పటి వరకు సర్కిల్ పరిధిలో 1,08,922 (37.27%) వినియోగదారులు తమ నెల వారి విద్యుత్ బిల్లులు టీజీఎన్పీడీసీఎల్ యాప్ , థర్డ్ పార్టీ యాప్ లు అనగా (గూగుల్ పే, ఫోన్ పే, పేటియం) ద్వారా కూడా చెల్లిస్తున్నారని వివరించారు. వేసవి కాలం కనుక బయటకి వెళ్లకుండా క్యూ లైన్ లో నిలబడి ఉండకుండా సమయాన్ని ఆదా చేసుకుంటూ, సురక్షితంగా ఇంట్లో ఉంటూ చిటికెలో విద్యుత్ బిల్లులు చెల్లించండి అని కోరారు.

## మంత్రి పొన్నంను కలిసిన ఎమ్మెల్యే మట్టా



**సత్తుపల్లి, మార్చి 27 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ను ను సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గురువారం సచివాలయంలో ఆయన చాంబర్లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కావాలని, అభివృద్ధి సహకరించాలని కోరారు.

## ప్లాస్టిక్ సంచులు నిషేధం

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని కాలఒడ్డు, జూబ్లీపుర, నయాబజార్, కాలేజ్ పరిసర ప్రాంతాల్లో మున్సిపల్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీధి వ్యాపారులు నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను వినియోగిస్తున్నట్లు గుర్తించడంతో, వాటిని స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. ఈ చర్యల్లో భాగంగా సంబంధిత వ్యాపారులకు రూ. 8,000/- జరిమానా విధించారు. ప్రజలు మరియు వ్యాపారులు పర్యావరణ పరిరక్షణకు సహకరించాలనే ఉద్దేశ్యంతో, నిషేధిత ప్లాస్టిక్ వినియోగం తక్షణమే నిలిపివేయాలని నగర పాలక సంస్థ విజ్ఞప్తి చేస్తోంది.



## వరిలో తెగుళ్ల నివారణ సుమోటిమో ఉత్పాదనతోనే సాధ్యం

**తల్లాడ, మార్చి 27 (ప్రజా జ్యోతి న్యూస్) :** వరిలో తెగుళ్ల నివారణకు సుమోటోమో వారి నూతన తెగుళ్ల ఉత్పాదన అందుబాటులోకి వచ్చిందని ఆ కంపెనీ రీజినల్ మేనేజర్ సురేందర్ సూచించారు. గురువారం ఖమ్మం జిల్లా తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలోని సుమారు 200 మంది రైతులకు ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వరిలో తెగుళ్ల నివారణకు సుమోటోమో కంపెనీ వారి మందులను వాడాలని సూచించారు. వాటి ద్వారా పాముపొడా తెగులు, పొట్ట కుళ్ళు నివారణకు ఎకరాకు 200 మిల్లీలీటర్లు వాడాలని సూచించారు. వీటి ద్వారా వరిలో వచ్చే తెగుళ్లను పూర్తిగా అరికడుతుందన్నారు. ఈ సందర్భంగా రైతులకు వరి సాగుచేసిన పంటను పిచికారి చేసిన పొలాన్ని క్షుణ్ణంగా పరిశీలించి రైతులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. అనంతరం తెగుళ్ల నివారణకు



ఎక్సెలియా మ్యాక్స్ మందులను రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టెరిటరీ మేనేజర్ ముఖేష్, ఎండిఓ సురేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## కే.పి.ఆర్ గౌతమ్ పాఠశాలలో ముందస్తుగా రంజాన్ వేడుకలు.

**సత్తుపల్లి, మార్చి 27, (ప్రజా జ్యోతి) :** పట్టణంలోని కే పి ఆర్ గౌతమ్ పాఠశాలలో ముందస్తుగా గురువారం రంజాన్ వేడుకలను పాఠశాల కరస్పాండెంట్ మందపాటి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం ఉపాధ్యాయులను, విద్యార్థులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి, వివిధ వేషధారణలో వారిని అలంకరించి, ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసి, వారితో పాల్గొని రంజాన్ వేడుకలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 రోజులుగా ఉపవాసం ఉండి,దీక్ష చేయడం వలన ప్రతి మనిషిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, రంజాన్ పండుగ విశ్వ మానవ కళ్యాణానికి దోహదపడుతుందని, క్రమశిక్షణ,ఆత్మ నియంత్రణ, ధర్మము,త్యాగము,నిష్ట ఓపిక,న్యాయము, మొదలగు పవిత్రమైన గుణములు అలవాడతాయని అన్నారు. అనంతరం పిల్లలకు ఉపాధ్యాయులకు ముందస్తుగా రంజాన్ శు



భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కిరణ్ కుమార్, ఉపాధ్యాయులు జానీ, షాజిదా,జాన్ బి, బి బి జాన్, నాగూర్ బి, రజియా ఉపాధ్యాయులు, చిన్నారులు పాల్గొన్నారు.

## వ్యాపార విస్తరణ దిశగా ప్రణాళికాబద్ధంగా అడుగులు వేయాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** వ్యాపార విస్తరణ దిశగా ప్రణాళికాబద్ధంగా అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరం బుర్హాన్ పురం పాత డిఆర్డిఏ ఆఫీసు రోడ్డు ప్రక్కన ఏర్పాటు చేసిన విజయ డెయిరీ పార్లర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ నూతనంగా విజయ డెయిరీ పార్లర్ ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రజలకు నాణ్యమైన పాల పదార్థాలు విక్రయిస్తూ మంచి లాభాలు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. మధిరలో ఇందిరా మహిళా డైరీ ఏర్పాటు చేశామని, విజయ డైరీతో సమన్వయం చేసుకుంటూ పాడి రైతులు నుంచి పాల సేకరణ చేసి సరఫరా చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. డెయిరీ పార్లర్ నిర్వాహాకులకు అవసరమైన శిక్షణ అందించేందుకు సహకారం అందిస్తామని అన్నారు. వేసవి కాలం దృష్ట్యా వ్యాపార అభివృద్ధిలో భాగంగా మిల్క్ షేక్, ఫాలుదా, పండ్ల రసాలు



వంటివి విక్రయించేందుకు గల అవకాశాలు పరిశీలించుకోవాలని కలెక్టర్ సూచించారు. పాలను ఉపయోగించి నాణ్యమైన లస్సీ తయారు చేసి అమ్మితే అధిక లాభాలు వస్తాయని, ఆ దిశగా ఆలోచనలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో విజయ డెయిరీ డి.డి. మోహన్ మురళీ, డిస్ట్రిబ్యూటర్లు నరేష్, జగదీష్, విజయ డెయిరీ పార్లర్ నిర్వాహకులు మదార్, తదితరులు ఉన్నారు.

## వ్యాపార విస్తరణ దిశగా ప్రణాళికాబద్ధంగా అడుగులు వేయాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఖమ్మం నగరంలో విజయ డెయిరీ పార్లర్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** వ్యాపార విస్తరణ దిశగా ప్రణాళికాబద్ధంగా అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరం బుర్హాన్ పురం పాత డిఆర్డిఏ ఆఫీసు రోడ్డు ప్రక్కన ఏర్పాటు చేసిన విజయ డెయిరీ పార్లర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ నూతనంగా విజయ డెయిరీ పార్లర్ ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రజలకు నాణ్యమైన పాల పదార్థాలు విక్రయిస్తూ మంచి లాభాలు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. మధిరలో ఇందిరా మహిళా డైరీ ఏర్పాటు చేశామని, విజయ డైరీతో సమన్వయం చేసుకుంటూ పాడి రైతులు



నుంచి పాల సేకరణ చేసి సరఫరా చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. డెయిరీ పార్లర్ నిర్వాహాకులకు అవసరమైన శిక్షణ అందించేందుకు సహకారం అందిస్తామని అన్నారు. వేసవి కాలం దృష్ట్యా వ్యాపార అభివృద్ధిలో భాగంగా మిల్క్ షేక్, ఫాలుదా, పండ్ల రసాలు వంటివి విక్రయించేందుకు గల అవకాశాలు పరిశీలించుకోవాలని కలెక్టర్ సూచించారు. పాలను ఉపయోగించి నాణ్యమైన లస్సీ తయారు చేసి అమ్మితే అధిక లాభాలు వస్తాయని, ఆ దిశగా ఆలోచనలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో విజయ డెయిరీ డి.డి. మోహన్ మురళీ, డిస్ట్రిబ్యూటర్లు నరేష్, జగదీష్, విజయ డెయిరీ పార్లర్ నిర్వాహకులు మదార్, తదితరులు పాల్గొన్నారు.

# సెర్ఫ్ లక్ష్యాల సాధనకు కట్టుదిట్టమైన చర్యలు

**రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్**

**పెండింగ్ కమీషన్ బకాయిలు ఐకెపి కేంద్రాలకు చెల్లించేలా చర్యలు**

**స్టిచ్చింగ్ కేంద్రాల ద్వారా ప్రైవేటు ఆర్డర్లు సైతం చేపట్టాలి**

**నవంబర్ వరకు జిల్లా సమైక్య భవనాల నిర్మాణం పూర్తి చేయాలి**

**సెర్ఫ్ కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన పంచాయతీరాజ్ కార్యదర్శి**

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** సెర్ఫ్ సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు కట్టుదటమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్ అన్నారు. గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి, సెర్ఫ్ కార్యక్రమాల పై సెర్ఫ్ సీఈఓ డి. దివ్య తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ యాసంగి మార్కెటింగ్ సీజన్ లో సెర్ఫ్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకెపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం 33 శాతం ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు చేయలేని పక్షంలో ఆ కేంద్రాలను ఐకేపి లకు బదిలీ చేయాలని, అదనపు వరి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటు సైతం స్వశక్తి మహిళా సంఘాలచే ప్రారంభించాలని కలెక్టర్ లకు తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమీషన్ మహిళా సంఘాలకు అందడం లేదని దీనిపై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమీషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని, గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలచే రైస్ మిల్లుల ఏర్పాటు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ, సెర్ఫ్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ



తయారు చేసుకోవాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి. కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షల నిర్వహణ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. నిర్ధారణ క్యాంపుల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. కుటుంబంలో వృద్ధాప్య పింఛన్ పొందుతున్న వృద్దులు ఎవరైనా మరణిస్తే, వారి జీవిత భాగస్వామికి అర్హత ఉంటే వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్ లకు సూచించారు. డిఆర్డిఓ, ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమీషనర్లతో సమావేశం నిర్వహించి ఇటువంటి కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. 3 నెలలు ఫించన్ తీసుకోని లబ్దిదారులు వలస వెళ్లినట్లు సిస్టమ్ నమోదు చేస్తుందని అన్నారు. వలస వెళ్లినట్లు నమోదు అయిన వివరాలను అధికారులు పరిశీలన చేసుకొని పెన్షన్ తీసుకోక పోవడానికి గల కారణాలు తెలుసుకోవాలని, లబ్ధిదారులు మరణిస్తే వివరాలను అప్ డేట్ చేయాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్వశక్తి మహిళా సంఘాలతో ట్యాగింగ్ చేసి స్కూల్ యూనిఫాం కుట్టు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. స్కూల్ యూనిఫాం కుట్టు పనులకు సంబంధించి అవసరమైన కటింగ్ మిషన్, ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా కుట్టు పనులు వేగవంతం అయ్యేలా చూడాలని, జూన్ నెల వరకు ఈ పనులు పూర్తి కావాలని అన్నారు. స్కూల్ యూనిఫామ్ కుట్టు పనులకు సంబంధించి కూలీ క్రింద 50 రూపాయలు మాత్రమే వచ్చినట్లు మహిళా సంఘాల సభ్యులు చెబుతున్నారని, దీనిని క్షేత్రస్థాయిలో కలెక్టర్లు పరిశీలన చేసి పెండింగ్ చెల్లింపులకు సంబంధించిన బిల్లులు సమర్పించేలా చూడాలని, ప్రభుత్వానికి సమర్పించిన ప్రతి బిల్లు చెల్లింపు పూర్తవుతుందని అన్నారు. స్వశక్తి మహిళ సంఘాల ద్వారా సృష్టించబడిన స్టిచ్చింగ్ సెంటర్ లు పూర్తి స్థాయిలో వినియోగించేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలకు యూనిఫామ్ కుట్టిన తర్వాత ప్రైవేట్ గా కూడా కుట్టు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, ముందుగా జిల్లా స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అనువైన భూములు గుర్తించాలని అధికారులకు సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, మండల కేంద్రాల స్థాయిలలో కూడా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు కార్యాచరణ ఉంటుందని ఆయన అధికారులకు తెలిపారు. మహిళలచే చేపట్టే పెట్రోల్ బంక్ లలో ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్, పిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలం, క్యాంటీన్, చిన్న హొటల్ ఏర్పాటు చేసేందుకు వీలుగా ఉండాలని అన్నారు. మహిళా శక్తి మాల్స్ ఏర్పాటు కూడా అవకాశాలు కల్పించాలని అన్నారు. జిల్లా సమాఖ్య భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ కింద షాప్స్ ఏర్పాటుకు ప్రతి జిల్లాకు లక్ష్యాలు నిర్దేశించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ లలో ప్రజలకు అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉండాలని, బజార్ ఎల్లప్పుడూ ప్రజలతో కిటకిటలాడేలా ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలలో వివిధ సమయాలలో నిర్వహించిన తనిఖీలలో అవకతవకలు గమనించి లైసెన్స్ రద్దు చేసిన పెట్రోల్ బంక్ లను మహిళా సంఘాలకు కేటాయించాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు ప్రమాద బీమా, సాధారణ బీమా పథకం ప్రభుత్వం అమలు చేస్తుందని, మరణించిన మహిళా సంఘాల సభ్యుల సరైన డాక్యుమెంట్ లను పరిశీలించి సరైన లబ్ధిదారులకు ఈ సహాయం అందేలా చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించి జిల్లాలో ఎంతమంది మహిళా సంఘాల సభ్యులు మరణించారు, వారిలో ఎంత మందికి ప్రమాద బీమా, సాధారణ భీమా అమలు అవుతుంది పరిశీలించి సంబంధిత లబ్ధిదారులకు సహాయం అందజేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, గతంలో ఖమ్మం జిల్లాలో ఉన్న 37 ఐకేపీ కేంద్రాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రస్తుత యాసంగి సీజన్ 137 కు పెంచడం జరిగిందని అన్నారు. 2022-23 సంవత్సరానికి సంబంధించిన కమీషన్ పౌర సరఫరాల శాఖ వద్ద పెండింగ్ ఉందని అన్నారు. గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ కూడా పూర్తి కావాల్సి ఉందని అన్నారు. దివ్యాంగులను నిర్ధారించేందుకు అవసరమైన పరికరాలు ఆసుపత్రిలో ఏర్పాటుకు సహకారం అందించాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ సన్యాసయ్య, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, డి.ఈ.ఓ. సోమశేఖర శర్మ, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విజయలక్ష్మి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విలేకర్ల అరికట్టడమే వర్కింగ్ జర్నలిస్ట్ లక్ష్యం

**లోగో ఆవిష్కరణతో నకిలీ విలేకర్లు బయటపడతారు : సీఐ**

**జర్నలిస్టుల లోగో అద్భుతమైన ఆలోచన :ఎస్ఐ**

**కూసుమంచి వర్కింగ్ జర్నలిస్ట్ లోగోను ఆవిష్కరణలో సిఐ సంజీవ్, ఎస్ఐ నాగరాజు**

**కూసుమంచిద, మార్చి 27 (ప్రజా జ్యోతి) :** నకిలీ జర్నలిస్టులను అరికట్టేందుకు వర్కింగ్ జర్నలిస్ట్ లోగో పని చేస్తుందని కూసుమంచి సీఐ సంజయ్ తెలిపారు. గురువారం కూసుమంచే వర్కింగ్ జర్నలిస్టులతో కలిసి వారు వర్కింగ్ జర్నలిస్ట్ లోగోను ఆవిష్కరించారు. ప్రస్తుతం వర్కింగ్ లో ఉన్న జర్నలిస్టులకు సంక్షేమ వెన్నుముకగా కూసుమంచి వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్రంలోనే మంచి గుర్తింపు పొందాలని కూసుమంచి సర్కిల్ ఇన్స్పెక్టర్ సంజీవ్, సబ్ ఇన్స్పెక్టర్ నాగరాజు ఆకాంక్షించారు. ఈ మేరకు మాట్లాడుతూ కూసుమంచిలో మంచి లక్ష్యంతో జర్నలిస్టులకు అత్యంత విలువైన సంక్షేమం అందించడానికి పెంద్ర అంజయ్య లాంటి సీనియర్ జర్నలిస్ట్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ కమిటీని ప్రారంభించుకోవడం శుభపరిణామం అన్నారు. సమాజంలో అందరివాడిగా గుర్తింపు ఉన్న వ్యక్తి ఆధ్వర్యంలో మీరందరు పనిచేయడం మంచి పరిణామమని కొనియాడారు. ఏకంగా జర్నలిస్టుల కోసం ఒక అసోసియేషన్ ఏర్పాటు కావడం అంటే జర్నలిస్టులకు మంచి రోజులు వచ్చినట్టేనన్నారు. కూసుమంచిలో ప్రారంభమైన అసోసియేషన్ రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం సమాజంలో ఎవరు జర్నలిస్టో, ఎవరు నకిలీ జర్నలిస్టో అర్థం కావడం లేదని, తద్వారా ప్రజలందరు ఇబ్బందులు పడుతున్నారని కూసుమంచి ఎస్ఐ నాగరాజు అన్నారు. ఇలాంటి సమయంలో వర్కింగ్ జర్నలిస్ట్ పేరుతో లోగో ఓపెన్ చేసి, ఆ లోగోను మోటార్ సైకిళ్ళకు స్టిక్కరింగ్



చేయడం వల్ల పోలీసులకు, ప్రజలకు మంచి అభిప్రాయం కల్గుతుందని అన్నారు. ఫీల్డ్ పై పనిచేసే వారిని ఈ లోగో గుర్తింపునిస్తుందని అన్నారు. కూసుమంచి వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పెంద్ర అంజయ్య మాట్లాడుతూ.. జర్నలిస్టులు మీడియా అంటే తనకు ఆది నుంచి ఎంతో అభిమానమని, తన జీవితంలో అగ్రభాగం జర్నలిస్టులకు సంక్షేమం చేయడమే ప్రధాన లక్ష్యంగామారిపోయిందన్నారు. ఇప్పటివరకు ఏ రాష్ట్రంలో లేని విధంగా అసోసియేషన్ నేరుగా అందరికీ తెలిసేలా సీఐ సంజీవ్, ఎస్ఐ నాగరాజు ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి జర్నలిస్టు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యముతో మీడియాలో పనిచేసే వారందరికీ సంక్షేమం కోసం ప్రత్యేకంగా రూపొందించినట్టు చెప్పారు. మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ మాట్లాడుతూ సమాజంలో నాల్గవ మూల స్తంభంగా ఉన్న మీడియాకి మంచి రోజులు రావాలంటే అన్ని వర్గాలు మీడియాను జర్నలిస్టులను గుర్తించాల్సి అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా మండలంలో తిరిగే నకిలీ జర్నలిస్టులను, అనధికార ప్రెస్ వాహనాలను నియంత్రించాలని సిఐ కి వినతి పత్రం జర్నలిస్టులందరూ అందజేశారు. అనంతరం వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సిఐని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి వడ్డెబోయిన వెంకయ్య, కార్యదర్శులు గౌరవ అధ్యక్షుడు సారబుడ్ల గోవిందా రెడ్డి, గౌరవ సలహాదారులు పందిరి వెంకట్ రెడ్డి, వేముల జనార్ధన్ రావు, కోశాధికారి గరిణి నాగేశ్వరరావు, కార్యదర్శి జల్లెపల్లి వెంకటేశ్వర్లు, మెడవరపు రాంబ్రహ్మం, సహాయ కార్యదర్శి ఇరుగు శ్రీనివాస్, కొలికపొంగు సతీష్, ప్రచార కార్యదర్శి కొండా శ్రీనివాస్ రావు, పోశం నాగార్జున, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొమ్ము వెంకటేష్, భూక్యా రాజేష్,సభ్యులు మాతంగి బార్గవ్, రాయబారపు రమేష్, మాజీ సర్పంచ్ వెంకట్ నాయక్, నూర్ బాషా దూదేకుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోందు మీయా తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పన్ను బకాయలపై 90%వడ్డీ రాయితీ



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ప్రభుత్వం ఇంటి పన్ను బకాయిలపై 90% వడ్డీ రాయితీ కల్పిస్తోంది. ఈ రాయితీ 31-03-2025 లోపు చెల్లింపు చేసిన వారికి మాత్రమే వర్తిస్తుంది. రెడ్ నోటీస్ పొందినవారు మరియు పెద్ద బకాయి దారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని తక్షణమే ఇంటి పన్ను చెల్లించాలని నగర పాలక సంస్థ విజ్ఞప్తి చేస్తోంది. ఈ నేపథ్యంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ పెద్ద బకాయి దారుల వద్దకు వెళ్లి ఇంటి పన్ను వసూలు చర్యలు చేపట్టారు. ఇప్పటికే కొన్ని పెద్ద బకాయి దారుల నుంచి పన్ను వసూలు చేయడం జరిగింది. ఇంటి పన్ను బకాయిలను త్వరగా చెల్లించి ప్రభుత్వం ఇచ్చిన వడ్డీ రాయితీ ప్రయోజనాన్ని పొందాలని తెలియ చేస్తున్నాం.

## బస్వాపురం లో యాసంగి వరికి బదులుగా జీరోటిల్లెజ్ మొక్కజొన్న సాగు శిక్షణ తరగతులు



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** చింతకాని మండలం బసవాపురం గ్రామంలో అఖిల భారత సమన్వయ పరిశోధనా సంస్థ సమగ్ర వ్యవసాయ పద్ధతుల విభాగం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ హైదరాబాద్ వారిచే యాసంగి వరికి బదులుగా ఆరుతడి ( జీరోటిల్లేజ్) పంటలను రైతులు ఎలా పండించాలనే విషయంపై రైతులకు అవగాహన సదస్సు చింతకాని మండలం బసవపురం గ్రామంలో రైతు వేదిక వద్ద నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేందర్ నగర్ హైదరాబాద్ నుండి డాక్టర్ సిహెచ్. ప్రగతి కుమారి పాల్గొని ఆరుతడి పంటలను వానాకాలం వరి పంట తరువాత మొక్కజొన్నను ఎలా పండించాలి అతి తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి వచ్చే విధంగా మొక్కజొన్నను ఎలా సేద్యం చేయాలి అను పలు అంశాల మీద శిక్షణ ఇవ్వడం జరిగింది తరువాత మధిర నియోజకవర్గ ఏ డి ఏ విజయ చందర్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్, పండ్ల తోటలు, కూరగాయలు పంటల దిగుబడి ఎలా వస్తుంది ఎలా పండించాలి. పంటలపై వచ్చు సబ్సిడీలు పలు అంశాలపై రైతులకు శిక్షణ ఇవ్వడం జరిగింది మరియు ఈ కార్యక్రమంలో మధిర అగ్రికల్చర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ రుక్మిణి దేవి మాట్లాడుతూ రైతులు అన్ని పంటలపై అవగాహన పెంచుకొని దశలవారీగా పంటకు కావలసిన పోష్టిక లోపాన్ని అరికట్టి పరిపుష్టిగా ఎరువులను అందించి లాభ సాటి దిగుమతులు ఎలా పొందాలో తెలిపారు. మరియు మధిర అగ్రికల్చర్ పరిశోధన సంస్థ అధికారి భరత్ మాట్లాడుతూ పప్పు ధాన్యముల పంటల సేద్యం వాటి లాభాలు గురించి వివరించారు. మదిర అగ్రికల్చర్ పరిశోధన సంస్థ మరో అధికారి నాగ స్వాతి మాట్లాడుతూ రైతులకు విత్తనాల ద్వారా వచ్చే తెగుళ్లు, విత్తన శుద్ధి చేసే ప్రక్రియ, రెక్కల పురుగు నివారణ, పలు అంశాలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో చింతకాని మండల వ్యవసాయ శాఖ అధికారి మానస వ్యవసాయ శాఖ బసవాపురం క్లస్టర్ అధికారి ఏ ఈ ఓ ఆయూషా ఫాతిమా మరియు గ్రామ పెద్దలు రాసాల మోహన్ రావు, మార్గం శ్రీనివాసరావు, బొడ్డు వెంకట రామారావు, సోమ సత్యం, ఆవుల నరసింహారావు, పోల్లా వెంకయ్య, వేములకొండ రమేష్, బద్దల నరసింహారావు మరియు వందనం, కోదుమూరు, రామకృష్ణాపురం , రాఘువపురం గ్రామ రైతులు ఈ శిక్షణ తరగతులలో పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ థియరీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

### అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

### ఏప్రిల్ 20 నుంచి 26వరకు పరీక్షల నిర్వహణ



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జాతి) :** తెలంగాణ ఓపెన్ స్కూల్ పదవ తరగతి, ఇంటర్మీడియట్ థియరీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఓపెన్ స్కూల్ పదవ తరగతి, ఇంటర్మీడియట్ థియరీ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో ఏప్రిల్ 20 నుంచి ఏప్రిల్ 26 వరకు నిర్వహించే పదవ తరగతి, ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలకు అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఓపెన్ పదవ తరగతి పరీక్షలు రాసే 655 మంది అభ్యర్థులకు 4 పరీక్షా కేంద్రాలు, 898 మంది ఇంటర్ అభ్యర్థులకు మరో 4 పరీక్షా కేంద్రాలను జిల్లా కేంద్రంలో సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ పరీక్షల పర్యవేక్షణకు 8 సిట్టింగ్ స్క్వాడ్, 2 ఫ్లయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేశామని అన్నారు. పరీక్షా కేంద్రాల లోపలికి సెల్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు ఎవరికి అనుమతి లేవని అదనపు కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ గది నందు సీసీ కెమెరా ఏర్పాటుకు జిల్లా విద్యాశాఖ అధికారి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలీస్ స్టేషన్ నుంచి పరీక్షా కేంద్రాలకు ప్రశ్నా పత్రాల తరలింపుకు తగిన బందోబస్తు కల్పించాలని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద బి.ఎన్.ఎస్. 163 సెక్షన్ అమలు చేయాలని, పరీక్షా కేంద్రాలకు సమీపంలోని జిరాక్స్ షాపులు మూసి వేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఏఎన్ఎం అత్యవసర మందుల కిట్, ఓఆర్ఎస్ ప్యాకేట్లతో అందుబాటులో ఉండాలని అన్నారు. పరీక్ష సమయానికి అనుగుణంగా బస్సులను అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలని తెలిపారు. త్రాగునీటి సరఫరా, పరీక్షా కేంద్రాల వద్ద పారిశుధ్య నిర్వహణ పనులను మున్సిపల్ అధికారులు చేపట్టాలని అన్నారు. పరీక్షలకు సంబంధించిన సమాధాన పత్రాలు పోస్టల్ శాఖ ద్వారా డి.ఆర్.డి.సి. సెంటర్ కు పంపేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులంతా సమన్వయంతో పని చేసి పరీక్షలను ప్రశాంత వాతావరణం లో నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర వర్మ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి, ఓపెన్ స్కూల్ జిల్లా కన్వీనర్ పాపారావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 23వ డివిజన్ లో రంజాన్ తోఫా పంపిణీ

### డాక్టర్ షేక్ రెహానా బేగం, నున్నా నాగేశ్వరరావు



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** దేశంలో బీజేపీ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత భారత దేశ విశిష్టతకు నిదర్శనంగా వున్న లౌకికవాదం ప్రమాదంలో పడింది అని సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, నగర ప్రముఖ డాక్టర్ షేక్ రెహానా బేగం ఆందోళన వ్యక్తం చేశారు . సిపిఎం పార్టీ ఖమ్మం వన్ టౌన్ పరిధిలోని 23వ డివిజన్ లో రంజాన్ సందర్భంగా పెద్ద ఎత్తున తోఫాలు అందజేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచంలోనే అన్ని దేశాల టెక్నాలజీ, సైన్స్ సహాయంతో అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తుంటే బీజేపీ పాలనాలోని భారత దేశం మాత్రం మతం, కులం పేరుతో దేశాన్ని భ్రష్టు పట్టించే పనిలో బీజేపీ నాయకులు తలమునకలై ఉన్నారు అని ఆరోపించారు. కరోనా సమయంలో పేద ప్రజలను ఆదుకునేందుకు కేరళ ప్రభుత్వం ఉచితంగా అన్ని నిత్యావసర వస్తువులు అందజేశారు అని కానీ మోడీ ప్రభుత్వం బడా కార్పొరేట్ సంస్థలకు రుణమాఫీ చేసే పనిలో వుంది అని ఆరోపించారు. లౌకికవాద భారతదేశాన్ని ఒక మతోన్మాద దేశంగా మార్చడానికి బీజేపీ, ఆర్ ఎస్ ఎస్ , భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు అని దేశ ప్రజలు వీరి ఆగడాలపై జాగ్రత్తగా వుండాల్సిన అవసరం కనిపిస్తోందని అని తెలిపారు. వేల సంవత్సరాల నుండి భారత దేశంలో అన్ని మతాల వారు భాయ్ భాయ్ గా కలిసి వున్నారని కానీ ఇప్పుడు బీజేపీ అధికారంలోకి వచ్చాన తర్వాత మత ఘర్షణలు బాగా పెరిగాయి అని విమర్శించారు. రాబోయే కాలంలో దేశాన్ని ఐక్యంగా వుంచి లౌకిక ప్రజాస్వామ్యాన్ని ముందుకు తీసుకొనిపోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, డివిజన్ సెక్రటరీ వై విక్రమ్, జిల్లా కమిటీ సభ్యులు ఎండి జబ్బార్, ఎస్ కె మీరా సాహెబ్, వన్ టౌన్ కార్యదర్శి ఎస్ కె నాగులు మీరా, నాయకులు తంగిరాల శ్రీకాంత్, హరిష్ , బేగం, అజితా, రవి, నాగేశ్వరరావు, సుధాకర్, జగన్ మోహన్ రావు, సత్తార్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా బాగం



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులుగా తిరిగి బాగం హేమంతరావు ఎన్నికయ్యారు. నిజామాబాద్లో ఈనెల 25, 26, 27 తేదీల్లో జరిగిన రాష్ట్ర మహాసభల్లో హేమంతరావును తిరిగి రెండవ సారి రాష్ట్ర అధ్యక్షునిగా మహాసభఎన్నుకుంది. నేలకొండపల్లి మండలం ముటాపురం గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించిన హేమంతరావు విద్యార్థి, యువజన ఉద్యమాలలో చురుకైన పాత్ర నిర్వహించారు. విద్యార్థి సంఘం (ఏఐఎస్ఎఫ్) జిల్లా అధ్యక్షునిగా, కార్యదర్శిగా, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షునిగా పని చేసిన హేమంతరావు సుదీర్ఘ కాలం సిపిఐ ఉమ్మడిజిల్లా కార్యదర్శిగా అవశేష ఖమ్మంజిల్లా కార్యదర్శిగా కూడా పనిచేశారు. ప్రస్తుతం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా, జాతీయ సమితి సభ్యులుగా పనిచేస్తున్నారు. రైతాంగ సమస్యలపై ప్రత్యేకించి వ్యవసాయ రంగంపై పూర్తి అవగాహన కలిగిన హేమంతరావు రైతు సంఘం అధ్యక్షునిగా ఎన్నిక కావడం అభినందనీయం. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పక్షాన రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతామన్నారు. మోడీ పాలనలో వ్యవసాయ రంగం వివక్షకు గురైందని రైతాంగ ఉద్యమాలను అణిచివేసేందుకు తప్ప సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించడం లేదని ఆయన ఆరోపించారు. వ్యవసాయోత్పత్తులకు మద్దతు ధర ప్రకటించడంతో పాటు గిట్టుబాటు ధర కోసం వ్యవసాయోత్పత్తులకు మార్కెటింగ్ కల్పన కోసం వ్యవసాయ రంగ పరిరక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నేతృత్వంలో పోరాడతామని హేమంతరావు తెలిపారు. ఖమ్మంజిల్లా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు దొండపాటి రమేష్ మిడికంటి వెంకట రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

# వన్ నేషన్ వన్ ఎలక్షన్ దేశ అభివృద్ధికి కీలక అడుగు

## నున్నా రవికుమార్



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** గురువారం పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలంలో పార్టీ కార్యాలయం లో మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ అధ్యక్షతన జరిగిన మండల కార్యశాలకు ముఖ్యఅతిథిగా హట్యా నాయక్ పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ నున్నా రవికుమార్ హాజరైనారు ఈ సందర్భంగా హట్యా నాయక్ మాట్లాడుతూ ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ దేశ అభివృద్ధి కోసం ప్రజల సంపదను దుర్వి నియోగం కాకుండా చూడటం కోసం అధికారుల సమయ పాలన వృధా కాకుండా ఉండటం కోసం దేశం ఆర్థికంగా బలపడటం పరిపాలనపై దృష్టి పెట్టడం కోసం భావితరాల భవిష్యత్తు కు బంగారు బాటలు వేయడం కోసం దేశంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనే విధానాన్ని దేశంలో అమలు చేయ డం కోసం మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీని వేయ డం జరిగింది ఆ కమిటీ ఇచ్చిన సూచనల మేరకు దేశానికి దేశ భవిష్యత్తుకు వన్ నేషన్ వన్ ఎలక్షన్ చాలా అవసరం అని నిర్ధారించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం గ్రామాల్లో గ్రామ ప్రజల్లో విస్తృతంగా చర్చించాలని దానివల్ల జరిగే ప్రయోజనాలను ప్రజలందరికీ వివరించాలని భారతీయ జనతా పార్టీ నిర్ణయించింది నేషన్ ఫస్ట్ అనే నినాదంతోటి భారతీయ జనతా పార్టీ పాలన ఉంటుంది కావున దేశ ప్రయోజనాల దృష్ట్యా అమలు పరచాలని భారతీయ జనతా పార్టీ భావిస్తుం దని దేశంలో ఎప్పుడు ఎక్కడ ఎన్నికలు జరిగినా భారతీయ జనతా పార్టీ విజ యాన్ని ఎవరు ఆపలేరని గతంలో అనేక సందర్భాల్లో జరిగిన ఎన్నికల్లో స్పష్టం అయింది కానీ కొన్ని ప్రతిపక్ష పార్టీలు దీన్ని అడ్డుకోవాలని కుట్రలు పన్నుతున్నారని వారికి ప్రజలు సరైన గుణపాఠం చెప్పాలని ఈ విషయా లను గ్రామాల్లో విస్తృతంగా చర్చించాలని సమాజాన్ని చైతన్య పరచాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు నున్నా రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంలో భారతీయ జనతా పార్టీ ముందుంటుందని దానికోసం పార్టీ నాయకత్వం అంతా కలిసికట్టుగా పోరాడుతామని అన్నారు ఈ కార్యక్రమంలో అనంతు ఉపేందర్ బొవనసి దుర్గారావు,మన్నే కృష్ణారావు, గెల్లా చక్రపాణి,నున్నా వెంకటేశ్వర్లు,సూరేపల్లి జ్ఞాన రత్నం ,మొహిద్దిన్,వెంకటరమణమ్మ, మన్నే రాధాకృష్ణ, సతీష్,నాగరాజు, నాగాచారి అనేకమందిని భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా రాజకీయాల్లో కీలక భూమిక పోషించిన జక్కంపూడి..

### మంత్రి తుమ్మల అనుచరుడుగా ప్రత్యేక గుర్తింపు..

### బిల్లుపాడులో విగ్రహం ఏర్పాటుకు కనివిని ఎరుగని ఏర్పాట్లు..



**తల్లాడ, మార్చి 27 (ప్రజా జ్యోతి న్యూస్) :** ఖమ్మం ఉమ్మడి జిల్లా రాజకీయాల్లో రాజకీయ ఓనమాలు తెలి సిన వారికి జక్కంపూడి కృష్ణమూర్తి పేరు తెలియదన డంలో ఎటువంటి సందేహం లేదు. ఆ పేరే ఉమ్మడి జిల్లాలో ఒక బ్రాండ్ లా మారుమోగింది. 40ఏళ్ల ఘన చరిత్ర కలిగిన రాజకీయ నేపథ్యం ఉన్న ఆయ న జిల్లాలో తనదైన శైలిలో రాజకీయ పాత్ర పోషిం చారు. రాష్ట్ర సీనియర్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రదాన అనుచరుడుగా ఉంటూ జిల్లాలో అభివృద్ధి పనులను తీసుకురావడంలో చొరవ చూపించారు.

**జనతా పార్టీలో రాజకీయ ప్రస్థానం..**

1976 సంవత్సరంలో జక్కంపూడి రాజకీయ ప్రస్థానం ప్రారంభమైంది. అప్పటి జిల్లా నాయకులు చేకూరి కాశయ్య ఆధ్వర్యంలో జనతా పార్టీలో రాజకీయ అరంగ్రేటం చేశారు. రాజకీయంగా తొలి అడుగులను ప్రారంభించారు.

**1978లో సర్పంచిగా..**

తల్లాడ మండలంలోని రామచంద్రపురం, బిల్లుపాడు, వెంకటగిరి గ్రామాలను కలుపుకొని గ్రామ సర్పంచిగా ఆయన విజయం సాధించారు. సర్పంచ్ గా గెలిచిన తర్వాత వెనుతిరిగి చూడకుండా గ్రామ అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషించారు.

**1983లో తెదేపాలో చేరిక..**

1983 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ అధినేత స్వర్గీయ ఎన్టీ రామారావు తెదేపాను స్థాపించి రాజకీయాల్లో పెనుమార్పు తీసుకొచ్చారు. జక్కంపూడి ఆనాడు తుమ్మల నాగేశ్వరావుతో పాటు తెదేపా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో అత్యంత సన్నిహిత్యం కలిగి ఉన్నాడు. ఆయన చేరికతో తల్లాడ మండలంలో భారీగా తెదేపాలో వలసలు ఊపందుకున్నాయి.




**1996లో తల్లాడ సొసైటీ చైర్మన్ గా..**

తల్లాడ సొసైటీ చైర్మన్ గా జక్కంపూడి కృష్ణమూర్తి 1996లో విజయం సాధించారు. అప్పుడు తల్లాడ, కల్లూరు మండలాలను కలుపుకొనిపోయే విధంగా సాగర్ కాలవలను తీసుకొచ్చి ఈ ప్రాంత పంటల సాగు చేసుకునే విధంగా ఆయన కృషి చేశారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శిగా, మధిర నియోజకవర్గ ఇన్చార్జిగా విధులు నిర్వహించి పార్టీలో కీలక భూమిక పోషించారు.

**2014లో టీఆర్ఎస్ చేరిక..**

ఆనాడు సీనియర్ నాయకులు తుమ్మల నాగేశ్వర రావుతో పాటు ఆయన టీఆర్ఎస్ పార్టీలో చేరారు. అనతి కాలంలోనే తుమ్మలకు మంత్రి పదవి రావ డంతో ఆయన అండతో తల్లాడ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారు. తల్లాడ మండలంలోని చుట్టుపక్కల రహదారులన్నీ, లింక్ రోడ్లన్నీ తీసుకురా వటంలో జక్కంపూడి కీలకపాత్ర పోషించారు. ఆనాడు బురదలో మంత్రి తుమ్మలను తీసుకొచ్చి రోడ్లు పోసే విధంగా కృషి చేయటంతో ఇప్పటికీ కూడా తుమ్మల ఆయన చొరవతోనే అభివృద్ధి చేశానని అనేక బహిరంగ సభల్లో చెబుతుంటాడు.



**2013, 2018లో సతీమణి ప్రేమలత విజయం..**

తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామ సర్పంచ్ గా ఆయన సతీమణి ప్రేమలత రెండు ధపాలు విజయం సాధించారు. గ్రామ అభివృద్ధి తో పాటు చుట్టుపక్కల గ్రామాలను కూడా అభివృద్ధిలో కీలక పాత్ర పోషిం చారు. పార్టీలతో సంబంధం లేకుండా అభివృద్ధిలో వెనకడుగు వేయకుండా నిధులు తీసుకొచ్చారు.

**కనివిని మగని రీతిలో విగ్రహం ప్రారంభానికి సన్నాహాలు..**

జిల్లాలో మంచి పేరు ప్రఖ్యాతలు కలిగిన జక్కంపూడి ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. ఆయన విగ్రహాన్ని గ్రామంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈనెల 29వ తేదీన విగ్రహాన్ని ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రమంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు ఎంపీ రఘురాం రెడ్డి, పలువురు సినీ ప్రముఖులు, జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలను ఆహ్వానించారు. గత పది రోజుల నుండి ఈ కార్యక్రమాలు విజయవంతంలో ఆయన కుమారులు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారు.

**తండ్రికి తగ్గ తనయుడిగా కిషోర్..**

తండ్రి వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న ప్రముఖ కాంట్రాక్టర్, ఆయన కుమారుడు జక్కంపూడి కిషోర్ రాజకీయాల్లో కీలక పాత్ర భూమిక పోషిస్తున్నారు. తండ్రి లేని లోటును ఆయన తీరుస్తూ గ్రామ ప్రజలకు తల్లాడ మండల ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. రాజకీయంగా నిత్యం ప్రజలతో మామేకమవుతున్నారు. తండ్రి విగ్రహ ప్రారంభం ఏర్పాట్లు తనమునకలై విజయవంతంలో కీలక పాత్ర పోషిస్తున్నారు.

## గ్రామ పంచాయతీ షాపులు బహిరంగ వేలంపాట

**కల్లూరు, మార్చి 27 (ప్రజా జ్యోతి) :** గ్రామపంచాయతీ ఆవరణంలో ఉన్న షాపులు వేలంపాట నిర్వహించబడుతున్నట్లు మండల స్పెషల్ ఆఫీసర్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లూరు గ్రామపంచాయితి కార్యాలయము ఆదీనములో గల 43 షాపులను 2025-26 ఆర్థిక సంవత్సరము అనగా ది. 01-04-2025 నుండి ది. 31-03-2026 వరకు సంవత్సరము పాటు ఒక్కొక్క షాపును కిరాయికి ఇచ్చుటకు విడివిడిగా ది. 29-03-2025 న ఉదయం 10.30 గంటలకు గ్రామపంచాయితి కార్యాలయము నందు గ్రామపంచాయితి ప్రత్యేక అధికారి, మండల పంచాయితి అధికారి కల్లూరు వారి సమక్షంలో బహిరంగ వేలంపాట నిర్వహించబడను.ది. 28-03-2025 సాయంత్రం 5.00 గంటలలోపు ఒక్కొక్క షాపుకు రూ..20,000/- లు డిపాజిట్ చెల్లించిన వారు మాత్రమే పాటలో పాల్గొనుటకు అవకాశం కలదని, అభిలాషపరులు అందరూ సకాలములో హాజరు కావలసిందిగా కోరనైనది.షాపుల కిరాయి నియమ నిభంధనలు తదితర వివరములు కార్యాలయము పనివేళలలో గ్రామపంచాయితి కార్యాలయము కల్లూరు నందు సంప్రదించగలరు. వేలమును వాయిదా వేయుట లేదా రద్దు చేయు అధికారం గ్రామపంచాయితికి కలదని తెలిపారు.

## రాంక్యా తండాలో అగ్రి డీలర్స్ సమావేశం



**రఘునాథపాలెం, (ప్రజా జ్యోతి) :** రఘునాథపాలెం: మండల పరిధిలోని రాంక్యా తండా రైతు వేదిక నందు మండల అగ్రి ఉత్పత్తుల డీలర్స్ అందరికి కలిపి మండల అగ్రికల్చర్ ఆఫీసర్ మరియు ఎడిఐ సంయుక్తంగా డీలర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేసి పురుగు మందులు, విత్తనములు, ఇతర ఎరువులు అమ్మకాలపై కొనుగోలు వాటి నాణ్యత ప్రమాణాలు ఎలా సరి చేసుకోవాలి అనే అంశాలపై తగు సూచనలు చేశారు. రైతులను మోసగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్యక్రమంలో మండల అగ్రి ఉత్పత్తుల డీలర్స్ పలువురు రైతులు పాల్గొన్నారు.

## మినీ ఇండోర్ స్టేడియంలో కరాటే పోటీలు



**కల్లూరు,బిమార్చి 27(ప్రజా జ్యోతి) :** ఝాన్సీ లక్ష్మీబాయి సెల్ఫ్ డిఫెన్స్ ట్రైనింగ్ సెక్షన్ లో భాగంగా మండలం ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఇండోర్ స్టేడియం నందు ఏర్పాటు చేసిన కరాటే పోటీలను ముఖ్యఅతిథిగా గర్ల్స్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ తులసి పాల్గొని పోటీలను ప్రారంభించారు.నైపుణ్యము ప్రదర్శించిన క్రీడాకారులను ఎంపిక చేసి వారికి జిల్లా గర్ల్స్ చైల్డ్ డెవలప్మెంట్ అధికారి తులసి యం. ఈ.వో పత్తి పాటి నివేదిత చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమం నిర్వహణ కార్యదర్శి బోడా భీమా, ఫిజికల్ డైరెక్టర్ పసుపులేటి వీర రాఘవయ్య ఫిజికల్ఎడ్యుకేషన్ టీచర్,పి.ఈ.టి లు కే రాధాకృష్ణ,జీ రమాదేవి,తులసి,త్రివేణి, పద్మ,అప్పారావు, కరాటే మాస్టర్ రేపల్లె బాలకృష్ణ,పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## మాజీ సర్పంచ్ మోహన్ రావుని అరెస్టు చేసిన పోలీసులు




**తల్లాడ, మార్చి 27 (ప్రజా జ్యోతి న్యూస్) :** పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కోరుతూ హైదరాబాదు వెళుతున్న తల్లాడ మండలం గోపాలపేట మాజీ సర్పంచి నల్లమోతు మోహన్ రావుని తల్లాడ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన వెళుతున్న కారును ఆపి పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చారు. అనంతరం మోహన్ రావు మాట్లాడుతూ పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని కోరారు. ఆ బిల్లులను విడుదల చేయాలని వెళుతున్న సర్పంచులను పోలీసులు అరెస్టు చేయటం సరైనది కాదన్నారు. ప్రభుత్వం ఆలోచించి బిల్లులను త్వరగా విడుదల చేయాలని ఆయన కోరారు.

## పాస్టర్ ప్రవీణ్ మృతి క్రైస్తవులకు తీరని లోటు

### ఎఐసిసి రాష్ట్ర అధ్యక్షులు రెవ.ఎనోష్ కుమార్



**కల్లూరు, మార్చి 27 (ప్రజా జ్యోతి) :** పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి క్రైస్తవ సమాజానికి తీరనిలోటని ఇండిపెండెంట్ అసోసియేషన్ క్రిస్టియన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రెవ.ఎనోష్ కుమార్ అన్నారు.గురువారం సెంటినరీ బాప్టిస్ట్ చర్చి సికింద్రాబాద్ నందు పాస్టర్ ప్రవీణ్ పగడాల బౌతికాయాన్ని టియుసిపిఎ జనరల్ సెక్రెటరీ గోనే సాల్మన్ రాజుతో కలిసి సందర్శించి ఘన నివాళు లర్పించారు.క్రైస్తవ సమాజం ఒక మంచి నాయకుని కోల్పోయిందని ఆయన మృతి క్రైస్తవ లోకాన్ని కలిసివేసిందని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి సంతాపం తెలియజేయడం జరిగింది.వారి మరణం వెనుక అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.సమగ్ర దర్యాప్తు జరిపి వాస్తవాలను బయటికి తీయాలని కోరారు.

## ఉగాది సందర్భంగా ముగ్గులు, ఆటల పోటీలు

**ఏన్కూరు, (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని రాజలింగాల గ్రామ యువత ఆధ్వర్యంలో ఉగాది పండుగను ఉత్సాహంగా జరుపుకోవాలని ఈ ఆదివారం గ్రామ స్థాయిలో మహిళామణులు అందరికీ ముగ్గుల పోటీలు, ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు ప్రథమ బహుమతిగా మూడు వేల విలువ గల పట్టు చీర, ద్వితీయ బహుమతిగా రెండు వేల విలువగల రైస్ కుక్కర్, తృతీయ బహుమతిగా పదిహేను వందల విలువ గల ప్రెషర్ కుక్కర్, మరియు పాల్గొన్న మహిళలకు కన్సోలేషన్ బహుమతులు అందజేస్తామని రాజలింగాల యువత ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ మహిళలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## డి ఎల్ పి ఓ గా జీవియస్ నారాయణ



**కల్లూరు మార్చి 27(ప్రజా జ్యోతి):** ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కల్లూరు డివిజనల్ పంచాయతీ అధికారిగా అదనపు బాధ్యతలను జీవిఎస్ నారాయణ చేపట్టారు.ప్రస్తుతం ఏన్కూర్ మండలం పంచాయతీ అధికారిగా ఆయన విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## అర్హులైన వారందరికీ పింఛన్లు, రేషన్ కార్డులు మంజూరి చేయాలి




**తిరుమలయపాలెం, మార్చి 27, (ప్రజాజ్యోతి) :** తిరుమలాయపాలెం మండలంలోని అర్హులైన వారందరికీ కొత్త పెన్షన్లు, రేషన్ కార్డులు మంజూరి చేయాలని, బోదకాలు (ఫైలేరియా) వ్యాదిగ్రస్తులను, వికలాంగులుగా గుర్తించి నెలకు 10,000 పెన్షన్ ఇవ్వాలని, మాస్ లైన్ జిల్లా నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు, తిమ్మిరి హనుమంతరావు గురువారం తిరుమలాయపాలెం మండల ప్రజా పరిషత్ అధికారి ఎంపీడీవో సిలార్ సాహెబ్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారానికి వస్తే ఆరు గ్యారెంటీ పథకాలతో పాటు, 420 వాగ్దానాలు అమలు చేస్తానని హామీ ఇచ్చింది. అందులో భాగంగా 57 సంవత్సరాలు నిండిన వారికి ఆసరా పెన్షన్ ఇస్తామని, ఆసరా పెన్షన్ 2016 నుండి 4000 కు, దివ్యాంగుల పెన్షన్ 3016 నుండి 6000 ఇస్తామని హామీ ఇచ్చింది. కాంగ్రెస్ అధికారానికి వచ్చి 15 నెలలు పూర్తయినప్పటికీ నేటికి ఇచ్చిన హామీలు అమలు చేయలేదని, పాత పెన్షన్లు పెంచలేదు, పైగా అర్హత లేని వారికి పెన్షన్లు వస్తున్నాయని అర్హత ఉన్నవారికి రావడంలేదని ఈ సమస్య ప్రక్షాళన పేరుతో 1,75,000 మంది పెన్షన్ దార్లను రద్దు చేసిందని, ప్రభుత్వం లబ్ధిదారులు వయసు 60 సంవత్సరాల నుంచి 57 సంవత్సరాల కుదించి వృద్ధులకు, వితంతువులకు, బోదకాలు బాధితులకు, ఒంటరి మహిళలకు, ఎయిడ్స్, ఇతర వ్యాధిగ్రస్తులకు 2016 నుండి 4000 ఇస్తానని ప్రభుత్వం హామీ ఇచ్చింది ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏ పథకానికైనా లబ్ధి పొందాలి అన్న రేషన్ కార్డ్ అవసరం కాంగ్రెస్ అధికారానికి వచ్చిన తర్వాత రేషన్ కార్డులు ఇస్తామని లబ్ధిదారులను ఆఫీసుల చుట్టూ తిప్పుతున్నది తప్ప నేటికే అమలు జరగటం లేదని వారన్నారు. తక్షణమే ఆసరా పెన్షన్లు, ఇచ్చిన హామీ మేరకు కొత్త వారికి పెన్షన్లు ఇవ్వాలని, కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని, బోదకాలు (ఫైలేరియా) వ్యాధిగ్రస్తులను వికలాంగులుగా గుర్తించి సదరం సర్టిఫికెట్లు ఇచ్చి నెలకు 10.000వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని. ఖమ్మం జిల్లాలో ముఖ్యంగా పాలేరు నియోజకవర్గంలో తిరుమలాయపాలెం మండలంలో బోదకాలు వ్యాధి మహమ్మారిలా విస్తరిస్తుందని. క్యూలెక్స్ దోమ కుట్టడం వలన ఈ వ్యాధి వ్యాపిస్తుందని దీనిని పూర్తిస్థాయిలో నివారించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వైఫల్యం చెందిదని, బోదకాలు బాధితులు కష్టపడి పనిచేసిన అలసిపోయిన జ్వరం వస్తుందని దానివల్ల పనిచేయలేక మళ్ళీ ఎదురు మందులకి డబ్బులు ఖర్చు పెట్టి విపరీతంగా నష్టపోతున్నారని అన్నారు. ఈ పరిస్థితి వికలాంగుల కన్నా అన్యాయమైనది కనుక వీరిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకొని నేలకు 10,000 ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తిరుమలయపాలెం మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు, పాలేరు డివిజన్ నాయకులు కొత్తపల్లి వెంకట్ రెడ్డి, ఆరంపల వెంకన్న, బానోతు శంకర్, పి ఓ డబ్ల్యు పాలేరు డివిజన్ కార్యదర్శి గోకినపల్లి సరోజన, కొత్తపల్లి లక్ష్మి, నామ అప్పారావు, మీగడ సత్యం, ఉసిల్ల నరసయ్య, తోకల సీతారాములు, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక తనిఖీలో బయటపడ్డ ఉపాధి హామీ పనుల అక్రమాలు




**తిరుమలాయపాలెం, మార్చి 27, (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలో 2023, 24 ఆర్థిక సంవత్సరంలో ఉపాదామి పనిలో చేసిన పనులపై 16వ విడత సామాజిక తనిఖీ మండల కేంద్రంలో గురువారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగింది. తనిఖీలో అడిషనల్ డిఆర్డిఏ పిడి సుంచు శ్రీనివాస్ ఎంపీడీవో సిలార్ సహాబ్ ఆధ్వర్యంలో గురువారం ఓపెన్ ఫారం సామాజిక తనిఖీ నిర్వహించారు. సామాజిక తనిఖీ బృందం మండల పరిధిలోని కాకరవాయి, శుద్ధ వాగు తండా, ఏనుకుంట తండా, మంగళ బండ తండా, పడమటి తండా తో పాటు పలు గ్రామాల్లో 23, 24 ఆర్థిక సంవత్సరంలో నిర్వహించిన పనుల్లో ఎన్నో అక్రమాలు జరిగాయని సామాజిక తనిఖీలో తేలింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత మూడు సంవత్సరాల నుండి ఉపాధి హామీ పనిలో టి ఏ లు, పంచాయతీ కార్యదర్శులకు పనుల బాధ్యతలు అప్పగించగా వారు మాత్రం ఉపాధి పనులలో పూర్తి సమయాన్ని కేటాయించకపోవడంతో ఎంపీడీవో, ఎంపీవో, ఏపీవో ఈసీ పర్యవేక్షణ లేకపోవడం, కిందిస్థాయి సిబ్బంది టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు ఇష్టానుసారంగా పనులు నిర్వహించడం వలన జరిగిన పనులకు బిల్లు చెల్లించిన పనులకు పనులు చేయించలేదని తనిఖీ బృందం వారు గుర్తించారు. చిత్తశుద్ధి లేకుండా పని చేస్తూ దొరికినంత దోచుకొని అవినీతికి పాల్పడినట్లు సామాజిక తనిఖీల లో తేలింది పలు గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు పనులు చేయకుండానే చేసినట్టు రికార్డులు సృష్టించారు. కేటాయించిన నరసరీల సంరక్షణ బాధ్యత తీసుకోవాల్సిన పంచాయతీ కార్యదర్శులు ఇష్టానుసారంగా మొక్కలు పెంచకుండా మొక్కలు పెంచినట్టు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసినట్లు గుర్తించారు. పలు గ్రామాల్లో ఉపాధి హామీ పనిలో చేసిన సీసీ రోడ్లు, నర్సరీలు, సైడ్ కాలువలు, డొంక రహదారులు, కాల్వమరుమత్తుల పనులు చేసిన వారి కాకుండా చేయని వారికి బిల్లులు చెల్లించినట్లు గుర్తించారు. 16వ సామాజిక తనిఖీలో జరిగిన అవినీతి పై జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ విచారణ జరిపించి అక్రమాలకు పాల్పడ్డ టిఏలు, పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలని ప్రజాధనాన్ని రికవరీ చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్, అడిషనల్ డిఆర్డిఏ పిడి చుంచు శ్రీనివాసరావు, డి వి ఓ సక్రియ నాయక్, డిసి వీరయ్య, అసిస్టెంట్ డివిఓ పవన్, ఏపీవో శ్రీదేవి, రమేష్ బాబు, ఎస్ఆర్పి చారి, పంచాయతీరాజ్ జేఈ ప్రఫుల్ కుమార్, ఏపీవో నరసింహారావు, ఎస్ వెంకటయ్య, టీఏలు బాబు, ఈ మనోహర్, ఆర్ మోహన్, బి కళ్యాణ్, సురేష్, కే వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యావికాస్ విద్యానికేతన్ లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు



**కూసుమంచి, మార్చి 27 (ప్రజా జ్యోతి) :** విద్యార్థులు విద్యతో పాటుగా అన్ని రంగాలలో రాణించాలని విద్యావికాస్ విధ్యానికేతన్ స్కూల్ ఛైర్మన్ ధరావత్ వెంకట్ అన్నారు.కూసుమంచి మండల కేంద్రంలోని విద్యావికాస్ విద్యానికేతన్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు పట్టణాలకు ధీటుగా కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తూ విద్యావికాస్ విధ్యానికేతన్ స్కూల్ అగ్రగామిగా నిలిచిందని తెలిపారు. సీనియర్ ప్రధానోపాధ్యాయురాలు సోనియా మేడమ్(కేరళ)ఆధ్వర్యంలో ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ,వెనుకబడిన విద్యార్థులను సైతం బాగా చదివేలా ప్రోత్సహిస్తూ స్కూల్ కి మంచి పేరు తీసుకువస్తున్నారని తెలిపారు. ప్రధానోపాధ్యాయురాలు దార సోనియా మాట్లాడుతూ విద్యార్థులు నిర్దిష్టమైన లక్ష్యంతో చదివి ఉన్నత స్థానాలను అధిరోహించి తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.చిన్న వయసు నుండే విద్యార్థులు చదువుతో పాటుగా క్రమశిక్షణ కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరినీ గౌరవిస్తూ సమాజంలో ఆదర్శంగా ఎదగాలని ఆకాంక్షించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించగా వార్షికోత్సవ వేడుకల్లో విద్యార్థులు చేసిన నృత్యాలు,సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో యాజమాన్యం దార చంద్రశేఖర్, అధ్యాపక బృందం వెంకటరమణ, సుకన్య, సీజా డాన్, ఉషారాణి, నాగలక్ష్మి, హసీనా, ఉష శ్రీ, సునీత, సరిత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించిన ఉద్యోగులకు అభినందనలు



**సత్తుపల్లి మార్చి27 (ప్రజా జ్యోతి)** సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని జే.వి.ఆర్ ఓసి లో 2024 - 2025 ఆర్థిక సంవత్సరంలో యాజమాన్యం నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి 112 లక్షల టన్నులను సాధించిన సందర్భంగా జే.వి.ఆర్ ఓసి లో విధులు నిర్వహిస్తున్న సూపర్వైజర్స్,పర్మినెంట్ ఉద్యోగులకు,కాంట్రాక్ట్ ఉద్యోగులకు సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ( ఐ.ఎన్.టీ.యు.సి ) తరపున అభినందనలు తెలిపిన కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ మరియు ఐఎన్టియుసి బృందం. ఈ సందర్భంగా వైస్ ప్రెసిడెంట్ రజాక్ మాట్లాడుతూ సింగరేణి 11 ఏరియాలలో ఎక్కడా లేని విధంగా సత్తుపల్లి నుండి అత్యధిక ఉత్పత్తి సాధించి చరిత్ర సృష్టించిన జే.వి.ఆర్ ఓసి ఉద్యోగులకు ప్రత్యేక ప్రోత్సాహక బహుమతులు ఇవ్వాలని యాజమాన్యాన్ని కోరారు. సింగరేణి సంస్థ ఉత్పత్తి లక్ష్యాలను సాధించుటకు ఐఎన్టీయూసీ యూనియన్ ఎల్లప్పుడూ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్,జాయింట్ సెక్రెటరీ నాగ ప్రకాష్,ఆర్గనైజింగ్ సెక్రటరీ కాసర్ల సమ్మయ్య, సెంట్రల్ కమిటీ నాయకులు సకినాల సమ్మయ్య, రామారావు(ఫిట్ సెక్రెటరీ, జె.వి.ఆర్ ఓసి )బాలాజీ ( ఫిట్ సెక్రటరీ,కిష్టారం ఓసి ),నాగేశ్వరరావు( ఫిట్ సెక్రటరీ,జె.వి.ఆర్ సి.హెచ్.పి )జే.వి.ఆర్ ఓసి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి,సురేష్,ఐ వి రెడ్డి, రామచందర్,దావూద్, నరేందర్,ఖాజా మొయినుద్దీన్,రత్నాకర్, కలవల శ్రీనివాస్,పొట్టి కిరణ్, మురళి, వెంకటస్వామి,జనగామ శ్రీనివాస్,షట్రక్ బాబు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# దైవజనుడు పగడాల ప్రవీణ్ మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి

## ప్రజా సంఘాల పాలేరు డివిజన్ కన్వీనర్ మందడి ఇజ్రాయిల్



**తిరుమలాయపాలెం, మార్చి 27 (ప్రజా జ్యోతి) :** దైవజనుడు పగడాల ప్రవీణ్ కుమార్ రాజమండ్రి కొత్తమూరు వద్ద అనుమాన స్పదంగా మరణించటం యావత్ ప్రజానీకాన్ని ఆలోచింపజేసే విధంగా ఉందని ప్రజా సంఘాల జేఏసీ పాలేరు డివిజన్ కన్వీనర్ మందడి ఇజ్రాయిల్ అన్నారు. ఇజ్రాయిల్ మాట్లాడుతూ దేశంలో మైనార్టీలపై, క్రిస్టియన్ లపై తీవ్రమైన దాడులు దౌర్జన్యాలు, హత్యలు జరుగుతున్నాయని, ఇటీవల కాలంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో పాస్టర్ల పై, దళితులపై జరుగుతున్న దాడులు హేయమైన చర్య అని మతం కంటే ముందు మనం మానవులమని గుర్తించి మానవత్వాన్ని చాటాలని అని అన్నారు. కేంద్రంలో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పడ్డాక బిజెపి ఆర్ఎస్ఎస్ భావజాలం కలిగిన వారు క్రిస్టియన్ ఫాదర్ అయిన ప్రవీణ్ ను అత్యంత కిరాతకంగా హత్య చేయటంతో క్రిస్టియన్లు, ప్రజాస్వామ్య వాదులు తీవ్రంగా ఖండించారు. మనకి రాజ్యాంగం కల్పించిన హక్కు మత స్వేచ్ఛ హక్కు ఎవరి మతాన్ని వాళ్ళు గౌరవించుకుంటూ వెళ్తున్న తరుణంలో ప్రవీణ్ హత్య మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉందని దీనిపై సిబిడి ఎంక్వయిరీ వేసి దోషులనుకాటేనగా శిక్షించాలని, మరల ఇట్లాంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జేఏసీ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ మందడి ఇజ్రాయిల్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ నీరుడు లాజరస్, సిపిఎం మండల కమిటీ సభ్యులు గోపోజి రవికుమార్ , ఉండేటి ధర్మరాజు, నూక తొట్టి సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

# పాలకొల్లు శ్రీను మీద చర్య తీసుకోవాలి



**సత్తుపల్లి, మార్చి 27 (ప్రజా జ్యోతి)** పాలకొల్లు శ్రీను మీద చర్య తీసుకోవాలని క్రిస్టియన్ సంఘాలు ఎన్ సి సి , పి ఏ టి టి ఆధ్వర్యంలో అతనిపై చర్యలు తీసుకోవాలని సత్తుపల్లి పోలీసు స్టేషన్లో సీఐ కిరణ్ కుఫిర్యాదు చేశారు. బుధవారము, పాస్టర్ ప్రవీను రాజమండ్రి లో యాక్సిడెంట్లో మృతి చెందారు, దానిని పురస్కరించుకొని, బుధవారం సాయంత్రం అంబేద్కర్ విగ్రహం వద్ద వారు ఆయనకు నివాళులు %శ్రీ% అర్పించారు. ఈ నివాళులు అర్పించిన ఫోటోలు చూసిన పాలకొల్లు శ్రీను చనిపోయిన ప్రవీణ్ ను విమర్శిస్తూ వాడమన్న గాంధీ నా,వాడేమన్న రైతా, వాడేమాన్న గొప్పవాడా, ఇంటింటికీ అడుక్కు తినే వాడు చస్తే ,పీడ విరగడైంది అనాల్సింది పోయి నివాళులు అర్పిస్తున్నారెండి అని తిట్టాడు. పాలకొల్లు శ్రీను ఎప్పటినుండో క్రిస్టియన్ నీ , పాస్టర్లును తిడుతున్నాడు, ఐనా మేము ఎప్పుడు తనని ఏమి అనలేదు. ఒక వ్యక్తి చనిపోయాడని జాలి కూడా లేకుండా ఎలా మాట్లాడతాడు,కావున అతనిని గద్దించి చర్య తీసుకోవాలని కోరుతున్నట్లు ఫిర్యాదు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి,సి, పి ఎ టి మండల కమిటీ ల ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్ర్యమంలో ఎన్ సి సి జాతీయ పొలిటికల్ వింగ్ అధ్యక్షులు కరుణాకర్ , రాష్ట్ర పొలిటికల్ వింగ్ అధ్యక్షులు పింగిలి సామేలు , ఎన్ ఎస్ యు ఐఅధ్యక్షులు సందీప్ గౌడ్ , మండల అధ్యక్షులు బి. వరప్రసాద్, మండల అధ్యక్షులు నిరీక్షణరావు , శ్యాంసన్,యాకోబు,జిల్లా యూత్ వింగ్ అధ్యక్షులు జొన్నలగడ్డ రాజు,రాయల ప్రభాకర్,దేవసహాయం, మాథ్యూస్,తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డులు ఆసరా పెన్షన్లు తక్షణమే మంజూరు చేయాలి

## సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ధర్నా

**సత్తుపల్లి, మార్చి 27 (ప్రజా జ్యోతి)** అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఆసరా పెన్షన్లు ను, ఇందిరమ్మ ఇళ్లను తక్షణమే పేదలందరికీ అందించాలని సి పి ఐ (ఎం ఎల్) మాస్ లైన్ జిల్లా కమిటీ పిలుపు మేరకు సత్తుపల్లి ప్రదర్శన నిర్వహించి మండల తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి వినతిపత్రం గురువారం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు గంటశ్రీను, డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు అమర్లపూడి శరత్ మాట్లాడుతూ తెలంగాణరాష్ట్ర లో కాంగ్రెస్ పార్టీ అధికారం రాగనే అందరికీ ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు , అన్నిరకాల పెన్షన్లు ఇస్తామని చెప్పి అధికారం వచ్చి15నెలలు గడుస్తున్న ఇచ్చిన వాగ్దానాలు అమలచేయటం లో పూర్తిగా విఫలం ఐనదని అన్నారు. అర్హత లేని వారికి పెన్షన్లు వస్తున్నాయని,అర్హత ఉన్నవారికి రావడం లేదని ఈ సమస్య ప్రక్షాళన పేరుతో 1,75,000 మంది పెన్షన్ రద్దు చేసింది గత ప్రభుత్వం లబ్ధిదారుల అర్హత వయసు 60 సంవత్సరాల నుండి 57 సంవత్సరాలు పూజించి వృద్ధులకు వితంతువులకు 200 నుంచి 2016 వరకు దివ్యాంగులకు 500 నుండి 3016 వరకు పెంచి ఇస్తానన్న హామీ మూడు సంవత్సరాల తర్వాత ఎన్నికల ముందు హడావుడిగా అమలు చేసింది. అయినప్పటికీ ఎనిమిది లక్షల మంది పెన్షన్ పెండింగ్లో ఉన్నాయని మన సత్తుపల్లి మండలం, మున్సిపాలిటీ పరిధిలో మొత్తం కలిపి 1054 పెండింగ్లో ఉన్నాయని వాటిని తక్షణమే మంజూరు చేయాలని,రేషన్ కార్డు లేని ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందే విధంగా చూడాలని ఇందిరమ్మ ఇళ్ళను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని మరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మండల నాయకులు ఒగ్గు నాగిరెడ్డి, కందిమల్ల ప్రసాద్,సున్నం కృష్ణ,సున్నం రాజారావు, నెక్కొండ అలివేలు,సురేష్ రామచంద్రరావు, హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు




# ఇఫ్తార్ దావత్‌లతో సోదరభావం, ఐక్యత పెంపు

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి)** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులు నిర్వహించుకునే ఇఫ్తార్ దావత్ లు సోదర భావంతో పాటు ఐక్యతను చాటి చెప్తాయని ప్రముఖ వైద్యులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్, డాక్టర్ కుసుమరాజు రవికుమార్, డాక్టర్ భాస్కర్ రెడ్డి అన్నారు.. గురువారం స్తంభాద్రి మెడికల్ అసోసియేషన్, ఖమ్మం మెడికల్ స్టాఫ్ ఆధ్వర్యంలో ఖమ్మంలోని పీఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఇఫ్తార్ దావత్ లో వారి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు.. 30 రోజుల కఠోర ఉపవాస దీక్షలతో కొనసాగే మాసం రంజాన్ మాసమని దాన ధర్మాలకు నెలవు రంజాన్ మాసమని వారన్నారు.. నెలవంక దర్శనంతో ఆరంభమైన ఉపవాస దీక్షలు 30 రోజుల తర్వాత మరల నెలవంక పునః దర్శనంతో రంజాన్



పండుగను జరుపుకునే అతిపెద్ద పండుగ రంజాన్ పండుగ అని వారు వ్యాఖ్యానించారు కఠోర ఉపవాస దీక్షలతో నిర్వహిస్తున్న ముస్లిం సోదర సోదరీ మణులందరికీ ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపు తున్నామని వారన్నారు. రంజాన్ మాసంలో ఐదు పూటల నమాజ్ తో పాటు రంజాన్ ప్రత్యేక తరావిహ్ నమాజును ఆచరిస్తూ మమ్మద్ ప్రవక్త చూపిన మార్గంలో పయనిస్తూ.. భక్తి శ్రద్ధలతో, దివ్య ఖురాన్ పఠనంతో, ఫిత్రా, జకాత్ లతో జరుపుకునే త్యోహార్ రంజాన్ పండుగ అని వారు ఉద్ఘాటించారు.. ఉపవాస విరమణ ఇఫ్తార్ అనంతరం మగరిబ్ నమాజును ముస్లిం సోదరులతో పాటు ఆచరించగా, ముస్లిం మైనారిటీ సోదరులు, శ్రేయోభిలాషులు వారిని మెహరూమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆరిఫ్ , డాక్టర్ అన్వర్, డాక్టర్ ఫయాజ్, డాక్టర్ జియా , జోయా నర్సింగ్ హోమ్ అధినేత రబ్బాని, డాక్టర్ కరీమ్ , ఇతర విభాగాల వైద్యులు, స్తంభాద్రి మెడికల్ అసోసియేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన కార్పొరేటర్‌లి

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కును ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల42 వ డివిజన్ లబ్ధిదారులకు ఇంటికి వెళ్లి చెక్కును అందజేసిన స్థానిక కార్పొరేటర్ పాకలపాటి విజయనిర్మల శేషగిరి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి నరేష్ పాల్గొన్నారు.

